విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

103254

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | ఏప్రిలు 16 వ తేది 1936 గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౦ | [illegible] శ్రీ ధాత సం॥ చైత్ర [illegible] గురువారము. [illegible] | సంచిక ౬౩

ప్రపంచమంతటను భారతస్వాతంత్ర్యోద్యమ తత్త్వ ప్రకాశము

లక్నో కాంగ్రెసులో జవహర్లాలుగారి అధ్యక్షోపన్యాసము

[illegible]

ఇతర ప్రపంచముతో సంబంధము

[illegible]

వినాశ లక్షణములు

[illegible]

[illegible] "National Govt." [illegible]

[illegible]

....

[illegible]

[illegible] Force of [illegible]

[illegible]

[illegible]

గ్రామ సమాచారములు

...చ్చినవారిని బ్రతికించుట

[illegible]

స్వాతంత్ర్యము —

INDEPENDENCE

హొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. జీతము లేక మందికమానను	4. శాశ్వతోద్యోగము
2. పరంపర వేతనము.	5. ముదసలికి ఉపయోగపడు పద్ధతులు
3. ప్రావిడెంటుఫండు లాభములు.	6. మీ జయమునకు కావలసిన అవసరము

మీ విజయము స్థిరము

వివరములకు వ్రాయుడు:— మా పట్టాలు రద్దుగా లేవు.
అకల్పిత లాభములు ప్రతి పట్టాకునుగలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మిక ప్రమాదముల వలన లాభములు గలవు.
మా సిబ్బలత్వము నిస్సందేహము.
పాలిసీలుహాలీనాసెములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ. ఓ. జి.

అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(మదరాసు)

పి. యస్. శాస్త్రి.
నిజాం రాష్ట్రము నకు
జెనరల్ ఆర్గనైజర్

బ్రాంచి: హనుమకొండ

[illegible]

ఎప్పుడుకదలని ధ్వజస్తంభము ఒకనిర్ణీతవేళ కదలుట

(స్వ. వి.)

[illegible]

గ్రామోద్ధరణమహాసభ

[illegible]

జాగీరుగ్రామములో 3 క్రొత్తపాఠశాలలు

(ఒకవిలేఖరి)

[illegible] ... రాత్రి పాఠశాల (Night school) ... [illegible]

నవీన దంతములు! దంతవైద్యము!

మా వద్ద అమెరికా దంతములు నూతన పద్ధతుల మీద సరసమైనధరకు తయారు చేయబడును. జీవితకాలమువరకు గ్యారంటీ. పండ్లనొప్పులు, పుచ్చులు, నోటి దుర్గంధములు అద్భుతముగా నివారణచేయబడును.
డాక్టర్ ఆర్. ఎస్. మన్నయ్య, దంతవైద్యులు
[illegible]

నాటి వార్తలు

పురపాలక సంఘములలో పత్రికా ప్రతినిధులకు అనుమతి

[illegible]

[౧] [illegible]

[౨] [illegible]

[౩] [illegible]

[౪] [illegible]

[౫] [illegible]

[౬] [illegible]

[౭] [illegible]

[౮] [illegible]

[illegible]

'ఉర్దూ' అను పేరునవీనము

[illegible]

[illegible]

[illegible]

జి. రఘునాథ్‌మల్, బ్యాంకర్

[illegible]

పండకాలపు సెలవులలో హైకోర్టు

[illegible]

బరారుసమస్య

[illegible]

ఆర్యసమాజ వార్షికోత్సవము

[illegible]

వైశ్యవితంతువివాహము

[illegible]

ఆయుర్వేద వైద్యసభ

[illegible]

గోలకొండపత్రిక
[illegible]
గురువారము

ఫ్యాక్టరీల, బాయిలర్ల శాఖా నివేదిక
౧౩౪౩ ఫ.

[illegible]

ఫ్యాక్టరీల శాఖ

[illegible]

బాయిలర్ల శాఖ

[illegible]

ఖాన్ సాహెబ్ నవాబ్ ... సయ్యద్ ... గారు

[illegible]

నిజాంరాష్ట్రమునకు ఉద్యోగములకు తగిన నియామకములచేయు సంఘము

[illegible]


... 'రామలక్ష్మణ' నాటకము

[illegible]

బజారు ధరలు

[illegible]

గండమాలనుండి విముక్తి



[illegible]

మార్లీగారి అనన్య సామాన్యపరిశోధనలు

పార్వతి పరమేశ్వరులు!

[illegible]

నిజాంగారికి సికింద్రాబాదు నిచ్చు విషయము

[illegible]

తుంగభద్రానది నీటి పంపకము

[illegible]

స్త్రీహత్యాభియోగము రద్దుచేయబడుట

[illegible]

భావల్పూరు సంస్థానములో హిందువుల మొర

[illegible]

భూమి కావలసినవారికి మంచి సమయము

అమీరుపేట జాగీరు గ్రామములో [illegible] సర్వేనంబర్లు అయిటములుగా చేసి వేలము వేయబడుచున్నవి.

ఈభూమి బేగంపేట స్టేషనునకు [illegible] పెద్దరోడ్డు, కోకటుపల్లిలో బంగళాలు నిర్మాణమగుచున్నవి- కొన్ని అద్దె [illegible] గలవు.

నల్ల, ఎఱ్ఱ [illegible] ఈభూమికి [illegible] దూరములో నున్నవి. విశాలమైన స్థలము-బంగల తోటలకు కూడా [illegible]

[illegible] మ. [illegible] రోజు సాయంత్రము ౪ గంటలకు [illegible] శివరాజబహద్దరు స్టేటుగారి [illegible] వేలము జరుగును.

[illegible] స్టేటునుండి [illegible]

భూమి వివరము

సర్వేనంబరు	విస్తీర్ణము	ఎక-గుంటలు
	౧	౧
	౨	౦-౨౫
రబీ	౧	౧-౦
	౨	౧-౦
	౩	౧-౧
	౪	౦-౨౫
	౫	౧-౦
	౬	౦-౩౯
	౭	౧-౦
	౮	౦-౨౪

డివిజన్ ఆఫీసరు మూలకరు

శివరాజబహద్దరు స్టేటు.

లక్నో కాంగ్రెసు సమస్యలు

భిన్న కాంగ్రెసు పక్షముల బలాబలములు

౧-౨ ఏప్రిలు ౧౯౩౭ వ తేదీ సాయంకాలము నుండి జరుగవలసిన లక్నో కాంగ్రెసు మహాసభయందు ఏఏ సమస్యలనుగూర్చి ఆలోచించి పరిష్కారము చేయవలెనో ఆ విషయముల సన్నాహకమై ఏప్రిలు ౭ వ తేదీ వరకు చర్చించి చిత్తు తీర్మానములు తయారుచేయుటకై ఇపుడు అధ్యక్షునితో కూడ నెహ్రూగారి కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము [వర్కింగుకమిటీ] ఏప్రిలు ౬, ౭ తేదులందు సమావేశమై తమ కార్యక్రమము ఆలోచనజేసిరి ఈసమస్యలయందు ఎక్కువకాలము ఆలోచించవలసిన విషయము కాంగ్రెసువారు నూతనరాజ్యాంగ విధానములో శాసనసభలలో సభ్యులై మంత్రిపదవులను స్వీకరించవచ్చునా కూడదాయనునది ఇది ఒక సంవత్సర కాలమునుండియు కలవరపెట్టుచుండిన సమస్యయే ఈసంవత్సరకాలములో కాంగ్రెసు కార్యకారిణీ సంఘమువారు రెండుపర్యాయములను కాంగ్రెసు స్థాయి సంఘము (అఖిలిండియా కాంగ్రెసుకమిటీ) వారు ఒకసారియు సమావేశమైనప్పుడు ప్రతిసారియు ఈసమస్య చర్చింపబడుటయు, అవునని కాని కాదనిగాని పరిష్కరించుటకు ఇప్పుడేమియు తొందరలేదని తీర్మానముచేయబడుటయు జరిగియుండెను ఇట్టితీర్మానములు చేయబడుటకు ముఖ్యకారణము తీర్మానములను చేయవలసివచ్చిన కాంగ్రెసు నాయకులకు ఎటు తీర్మానము చేయుటకును తోచకుండుటయే

మంత్రిపదవులనుకూడ స్వీకరించవలెను అను ఆలోచన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు లోనుండు బూలాభాయి దేశాయి, సత్యమూర్తిగార్లకు పార్లమెంటరీబోర్డు ఏర్పడునప్పటికి ఉండినట్లు బహిరంగముగ తెలిసియుండలేదు భారత శాసనసభయగు ఇండియన్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసుపక్షము గెలిచినతర్వాత మొదటి క్రొత్తఅసెంబ్లీ సమావేశమైనతర్వాత సత్యమూర్తిగారు "చూడండి కాంగ్రెసుపక్షమువారము మేమేమిచేసెదమో! మద్రాసురాష్ట్ర శాసనసభ ఎన్నికలు మరల జరిగినపుడు కాంగ్రెసుపక్షమునకు అసెంబ్లీలో మెజారిటీ కలిగినయెడల ఆ తప్పుడు అప్పుడు బొబ్బిలిరాజాగారి మంత్రివర్గము ఉండునా!" అని ఇట్టి ప్రగల్భ ప్రసంగములను ప్రారంభించిరి ప్రతియుపన్యాసమందును ఈప్రగల్భములు అగ్రస్థానము వహించుచుండెను మద్రాసు రాష్ట్రములో అధికారమందున జస్టిస్ పక్షనాయకులను, వారికి సహాయభూతులైన ఇతరులను కాంగ్రెసువారు మంత్రిపదవి స్వీకరణకు అనుమతించినచో కదా ఈప్రగల్భములు చెల్లునది— సత్యమూర్తిగారి మాటలువాడే కాంగ్రెసు శాసనసభలలోనికి ప్రవేశించినది మంత్రిపదవులను అనుభవింపవలెనను ఆశతోనే యున్నట్లున్నది అట్టి ఆశలవారలు ఇతరపక్షములు మంత్రిపదవులను స్వీకరించిన ఎందుకు కూలనాడుచెందుట— ఇదంతయు కాంగ్రెసువారి మోసబుద్ధికి నిదర్శనముగాదా—దీనిని కనిపట్టియేయుండుము గాంధిమహాత్ముడు ఈపాపము నాకెందుకని కాంగ్రెసునుండి చీలిపోయినది—— అని ఇట్లు కాంగ్రెసుపక్షమునకు ఉపన్యాసములందును పత్రికలందును ఆపాదించసాగిరి ఒకవేళ ఇ కాంగ్రెసు ప్రతిష్ఠను జనులదృష్టిలో భగ్నము చేయుటకై చేయబడుప్రచారము కాంగ్రెసు నాయకులను ఇట్టిస్థితిలో మంత్రిపదవి స్వీకరణకు అనుకూలముగ తీర్మానించుట తగదని హెచ్చరించియుండును

కాంగ్రెసు నాయకులలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారివంటి సనాతనులుకొందరు గెలవరు వారలకు శాసనసభా ప్రవేశమన్న నే గిట్టదు అయితే ప్రభుత్వముయొక్క తీవ్ర నిగ్రహ విధానముక్రింద కాంగ్రెసు వారందరుబెదరుకొని నిస్సహాయులనుగన్నట్లు చేయబడిన స్థితిలో శాసనోల్లంఘనము వంటి తీవ్రక్రియ సాధ్యముకాక వదలిపెట్టినపుడు ఊరక కూర్చుండవలెరుగదా పాపము పట్టాభిగారు కాంగ్రెసువారు శాసనసభా ప్రవేశము చేయవచ్చుననివిధిలేక అంగీకరించిరి పోని పాపము అనుకొన్నందుకు మంత్రిపదవులకూడ కావలెనన్న వారి వాదమును ఎందుకు సహించును అదియునుగాక మంత్రిపదవులను స్వీకరింతురని సత్యమూర్తిగారు కాంగ్రెసుయొక్క అనుమతిలేకయే ప్రగల్భించినందుకు జస్టిసు ముఖ్యనాయకులు తీవ్రముగ విమర్శించిరి ఎందుకనగా సత్యమూర్తిగారు కాంగ్రెసుయొక్క అనుమతిలేకయే మంత్రిపదవీస్వీకరణకు అనుకూలముగమాట్లాడుటవలన మంత్రిపదవీ స్వీకారమునకు కాంగ్రెసు అనుమతించినా పలువురు కాంగ్రెసువాదులందు అధికారాభిలాషపుట్టి వారు కాంగ్రెసు పేర అధికారపదవుల నాశ్రయించుటయు, వాటిని నిల్పుకొనుటకై ఎన్నియో నైచ్యములకు పాల్పడుటయు జరుగునేకాని, మంత్రులకు జీతముమీద అధికారముమీద అధికారము లేనందున వారు చేయగల దేశసేవయేమియు ఉండజాలదు ఇది పట్టాభిగారిలోంట్ల అనుమానము

అంతేగాక గత సంవత్సరము జరిగిన బొంబాయి కాంగ్రెసు మహాసభనుంచి కాంగ్రెసు నాయకులు కొందరు కాంగ్రెసులోనే అంతర్గతముగ సోషలిస్టుల పక్షము నేర్పరచుకొని కాంగ్రెసును సోషలిజము వైపుత్రిప్పజూచుచున్నారు ఇపుడు లక్నో కాంగ్రెసు మహాసభాధ్యక్షులగు జవహర్లాలు నెహ్రూగారు తత్త్వమును ఇదియే వీరిచు వ్యసిద్ధాంతములు పెద్దపెద్ద జమీందార్లు సంస్థానాధిపతులు ఉండక, దేశములోని కృషియోగ్యమగు భూమియంతయు కృషిచేయువారలకు సమానముగ పంచియివ్వబడవలెను, దేశములోని పరిశ్రమల లాభముల నుండి ఆపరిశ్రమలందు కూలినాలిచేయువారలకు ఎక్కువ భాగము చెందవలెను, యుద్ధము వచ్చినపుడు భారతీయులు బ్రిటిషువారికి తోడ్పడుటకు అసమ్మతించునట్టుయుండి అదను స్వరాజ్యమునకై ఉపయోగించుకొనవలెను, ఈలోగా రైతు సంఘములకును కార్మిక సంఘములకును కాంగ్రెసులో ప్రధాన స్థానమిచ్చి రైతులను కార్మికులను ఐకమత్యముగలవారినిగ చేయవలెను ఈ పార్లమెంటరీబోర్డు ముఖ్యనాయకులు మంత్రిపదవీ స్వీకరణ ప్రశంసవల్లిగనే, ఈ సోషలిస్టులు మంత్రిపదవులను స్వీకరించుట అన్యాయమనియు, ఇపుడు కాంగ్రెసు ఐకమత్యముతో బ్రిటిషువారిసామ్రాజ్యతత్త్వమును [Imperialism] ప్రతిఘటించవలసియున్నదనియు, ఈఐకమత్యముతో సామ్రాజ్యతత్త్వమును ప్రతిఘటించుటకు మంత్రిపదవీస్వీకరణవలన సన్నగిల్లి అధికారదురభిలాష ఏర్పడుననియు, అందుచే కాంగ్రెసువారలను అనేక నైచ్యములకు పాల్పడవలసివచ్చుననియు —వాదించసాగిరి వీరి ముఖ్యనాయకులు స్వామి సంపూర్ణానంద, స్వామి సహజానంద, శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ మున్నగువారలు

ఇట్లు ఒకవంక క్రొత్తపక్షములవారి దోషారోపణ ప్రచారమును, ఇంకొకవంకపట్టాభిగారివంటి సనాతనకాంగ్రెసు నాయకులయొక్కయు మంత్రిపదవి స్వీకరణ ప్రతికూలతయు, గట్టిగా ఏపక్షముయెడలను పట్టుదలలేని కాంగ్రెసు నాయకులకు ఎటుతోచనీయలేదు మంత్రిపదవీస్వీకరణ ప్రతికూలవాదుల పక్షమున సంఖ్యాబలమున్నది అధికసంఖ్యాకులు కాంగ్రెసువారలు నిర్బంధవిధానముక్రింద జైళ్లలో అవస్థపడి విసుగుజెందినారు, వారలకు గాంధిగారు చెప్పే ఖద్దరుమున్నగు నిర్మాణ కార్యక్రమము చప్పచప్పగనున్నది, శాసనసభలలోచేరి ఇప్పుడుండు ఇతరమంత్రివర్గములవలెఅధికారములనుండి తొలగింటి కాంగ్రెసువిధానముప్రకారము పరిపాలనచేయుటలో గౌరవమున్నదనుకొను, ఇతర బ్రిటిషుఅధికారులవలెనే తాము పలుకుబడి ని పయోగించుట— అట్టి కార్యక్రమము పై ఉత్సాహము ఎక్కువైనది కొందరు "శాసనసభ సభ్యులు" అనియు, మంత్రులు అనియు గౌరవము సంపాదించుటకు ఉత్సాహులుగనున్నను ఏదిఏమైనను కాంగ్రెసు కార్యకారిణీ సభయందును, కాంగ్రెసు స్థాయిసంఘమందును బహుసంఖ్యాకులు (రాజేంద్రప్రసాదు, వల్లభాయి పటేలుయున్నట్టివారలు) సోషలిజమని ఒకరి వాదమునుగాని నైష్ఠికయని ఇంకొకరివాదమునుగాని చిన్నజేయక వాస్తవ పరిస్థితులనుబట్టి కాంగ్రెసు మహాసభలో సభ్యుల అధికసంఖ్యాకులు ఎటుమొగ్గుచుండిన నట్లే పరిష్కారము చేసి, తమ చేతనైనంతవరకు, కాంగ్రెసు ఐకమత్యమునకును, పటుత్వమునకును భంగము కలుగకుండ కాపాడవలెనను నిష్పక్షపాతదృష్టి గలవారు ఒకవంక సనాతనులకును సోషలిస్టులకును, ఇంకొకవంక మంత్రిపదవి స్వీకరణ వాదులకును సమాసమ్మతమైన సమాధానమార్గము అవలంబించుటయే యుక్తమనివారు ఎటుగాని పరిష్కారము చేయకుండుటయే యుక్తమని తలచిరి మంత్రిపదవీ స్వీకరణవాదులు మార్గము తమకెవరికిని సంపూర్ణముగ తృప్తికరముగాకున్నను సోషలిస్టుల తీవ్రప్రతిఘటన ముందు నిష్పక్షపాతులైన నాయకులమాటలనే శిరసావహించుట ఎక్కువ లాభకరమని అంగీకరించిరి

కాని వారల బుద్ధులు సోషలిస్టుల వాదము చేమారుగా? పత్రికలందు ఉభయపక్షముల వాద ప్రతివాదములు జరిగినవి ఇవన్నియు పత్రికాభిప్రాయములను కలిపిచూచె మంత్రిపదవీ స్వీకరణపక్షము బలము వృద్ధియగుచున్నట్లు సూచించెను రాజేంద్రప్రసాదుగారు తమదేశసంచారములోను ఈ విషయమునే గుర్తించిరి కాని సోషలిస్టులు ఇపుడు అల్పసంఖ్యాకులైనను, "ఎట్టకొద్ది-కూతఘనము" అన్నట్లు వారి పట్టుదల దుర్భరముగానున్నది వారు సూచించు కార్యవిధానమునకు ఉద్రేకము ఎక్కువకనబడుచుండుటచే ఉడుకురక్తముగలవారు ఎక్కువగ అందులో చేరుచున్నారు ఈరీతిగ సంఖ్యాబలమందు ఎక్కువమార్పు కనబడకున్నను గత సంవత్సరాంతములోపల కొద్దిగనైనను హెచ్చినదనియే చెప్పవలెను కావునమరల కాంగ్రెసునాయకులకు ఎటుగాని పరిష్కారము చేయలేని డోలాయమానదశ ఇంకనుతప్పలేదు త్వరపడి మంత్రిపదవులను స్వీకరించవచ్చునని తీర్మానింతుమా డాక్టరు పట్టాభి జవహర్లాల్ నెహ్రూ స్వామి సహజానంద మున్నగు గొప్పకాంగ్రెసు నాయకులు కాంగ్రెసునుండి చీలిపోదురు స్వీకరించరాదందుమా భూలాభాయిదేశాయి, సత్యమూర్తి, టంగుటూరిప్రకాశము మున్నగు సమర్థులు చీలిపోయెదరు ఇట్టిచిలికను అవశ్యనింపబడవలెనేకముగనా! అదియునుగాక క్రొత్తరాజ్యాంగముక్రింద రాష్ట్రీయ శాసనసభలకు ఇప్పుడిప్పుడే ఎన్నికలు జరుగవు ఎట్లైనను ఇంకొక సంవత్సరము పట్టవచ్చును కావున ఇప్పుడే అటో ఇటో పరిష్కారము చేయవలసిన తొందరలేదు మరియు క్రొత్త శాసనసభలకు ఎన్నికలుజరిగి కాంగ్రెసు ఎన్నికలలో విజయము పొందినట్లు తేలిన తర్వాత ఆవిషయము చర్చించవచ్చునో, ఇపుడు ఇటుఅటు తీవ్రముగ తమ పక్షమునే వాదించుచు ఎదుటివారిని గమనించనివారు, త్వరగా తీర్మానము చేయవలసి వచ్చినప్పటికి అప్పటికి పరిస్థితి తీర్మానములను చెసికొనవచ్చును—అనగా అప్పుడు పరిస్థితులే సులభముగా పరిష్కారము చేయును అనియు నిష్పక్షపాత నాయకుల అభిప్రాయమై యుండవచ్చును

కార్యక్రమము

ఎట్లైననేమి కాంగ్రెసు కార్యకారిణీసంఘసభ్యులు అందరును ఏప్రిల్ ౬ వ తేది నాడు మధ్యాహ్నము ౧౪ గంటకు అలహాబాదులో ఆనందభవనములో సమావేశమైరి. ఇదివరకే కొన్నిరోజులకు ముందే ఢిల్లీలో కార్యకారిణీ సభవారు సమావేశమై మంత్రి పదవీస్వీకార విషయమున ఎక్కువ ఏమియు తీర్మానించబడెనో ప్రకటింపబడలేదు కాని ఆసభయందు రాజగోపాలాచారిగారు, గాంధీ మహాత్ముడును హాజరుగానందున వారి సలహాలు లభించలేదు ఇపుడు ఆ సలహాలని లాభము దొరకెను, ఆసాయంకాలము ౫౹౪౦ గం॥ల వరకు చర్చజరిగెను ఫలహారముకై వచ్చినతర్వాత మరల రాత్రి ౧౪౦ గం॥ల వరకు చర్చ జరిగెను మహాత్ముడు ఇరుపక్షముల వాదములను మొదటినుండి కడవరకును వినుచుండెనుగాని వాడు మౌనవ్రతముచే చర్చలలో పాల్గొనలేదు మరల ౭వ తేది ఉదయము ౯ గంటల నుండియు సభ జరిగెను సాయంకాలము ౪ గంటలకు చర్చ ముగిసెను తుదకొక దీర్ఘమైన తీర్మానమ్ముచేయబడి ప్రకటింపబడెను బ్రిటిషు పార్లమెంటు వారు గత సంవత్సరము (౧౯౩౫) ఆమోదించిన నూతన రాజ్యాంగ విధానమును నిరాకరించుట ఈతీర్మానమందలి మొదటి అంశము. రెండవ అంశము భారతీయులు స్వయముగా నిర్ణయించుకొను రాజ్యాంగమే వారలకు అంగీకరించదగునుఅని స్పష్టము చేయుచున్నది మూడవ యంశము అట్టి రాజ్యాంగమును నిర్ణయించుటకొకమార్గమును చూపుచున్నది ఆదేమన భారతదేశమందు యుక్తవయస్సు వచ్చినవారందరికిని ఓటిచ్చు అధికారముండి వారలు ఎన్నుకొను ప్రతినిధు లోకసంఘముగూడి రాజ్యాంగ విధానము నిర్ణయించదగును, అట్టి సకల ప్రజా ప్రతినిధి పరిషత్తు నేర్పరచుటకై ఇప్పుడు శాసనసభలలోనుండు కాంగ్రెసు సభ్యులందరును కృషిచేయవలెనను హెచ్చరిక నాల్గవయంశము అయిదవఅంశము క్రొత్త రాజ్యాంగముక్రింద శాసనసభల ఎన్నికలకు సంబంధించినది. కాంగ్రెసువారు ఎన్నికలలో పాల్గొనవలసినదను విషయము అంగీకృతమయ్యెను సంపూర్ణస్వాతంత్ర్యమే కాంగ్రెసుయొక్క పరమావధియని ఆమోదించి, కాంగ్రెసు ఎట్లుచెప్పిన అట్లు వినువారలే ఈ ఎన్నికలందు కాంగ్రెసుపక్షమునకు అభ్యర్థులుగా ఎన్నికలలో నిలుపబడదగును, కాంగ్రెసువారు సాధించదలచిన లాభములను ఎన్నికలకుముందే ఒట్లర్లగు ప్రజలకు వాగ్దాన పత్రరూపమున ప్రకటించవలెను ఈపత్రములలో అన్నిరాష్ట్రములకును సమాన ములగు విషయములందును అయారాష్ట్రములకు ప్రత్యేకములగు విషయములనుకొని ఆపత్రములందు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములు చేర్పవచ్చును కాని అట్టి ప్రకటనల కాంగ్రెసు స్థాయిసంఘమువారి ఆమోదము బడయవలయును

అఖిల కాంగ్రెసు సమస్యలు

౧౦ వ పేజి తరువాయి.

పడిన శాసనసభల ఎన్నికల సంబంధమైన పనులన్నిటిని ఇదివరకు కాంగ్రెసుకు ఒక అంగముగా పార్లమెంటరీ బోర్డు అమలుచేయుచుండెను. కాని ఇకపై కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘమే అపనుల బాధ్యత వహించవలెను కాబట్టి పార్లమెంటరీ బోర్డులను ఎన్నుకొనవలసిన అవసరము లేదు అఖిలభారత మంత్రిపదవి స్వీకరణకు సంబంధించినది. ఈవిషయము మంత్రిపదవి స్వీకరణా వసరమేర్పడినప్పుడు వివిధరాష్ట్రీయ కాంగ్రెసు సంఘములతో అభిప్రాయము అడిగి కాని కాంగ్రెసు స్థాయిసంఘమువారే నిర్ణయించవలెనని తీర్మానించబడినది.

కాంగ్రెసు నిబంధనలలో మార్పు

లక్నో కాంగ్రెసు మహాసభవారు పరిష్కరించవలసిన రెండవ సమస్య గత సంవత్సరము బొంబాయి కాంగ్రెసు మహాసభలో ఆమోదించబడిన నియమావళిలో కొన్ని మార్పులు. మొట్టమొదటిది కాంగ్రెసు సభ్యుడగుటకు అర్హతను కూర్చినది.

కాయకష్టము

ప్రతి కాంగ్రెసు సభ్యుడును కాయకష్టము చేయుచుండవలెనను ఒకనియమము గాంధిమహాత్మునిచే సూచించబడి బొంబాయిలో నిరుడు ఆమోదించబడెను. ఏదెవరికిని ఇష్టము లేకనే లేదు. కాంగ్రెసు సభ్యులు కాయకష్టము చేయుటయు గతసంవత్సరము జరుగలేదు. పైగా అనేకులు కాంగ్రెసు అధ్యక్షునికి ఈ నిబంధన తొలగించుటకు సూచించిరి. కొందరు కాంగ్రెసు భిన్నపక్షములవారు (ఉదా: లిబరల్ పక్షమున శ్రీనివాసశాస్త్రి) కాంగ్రెసులో చేరవలెనన్న ఇట్టి నిరర్థకమైన నిబంధన తొలగింపవలెనని సూచించిరి సంపూర్ణస్వాతంత్ర్య సిద్ధాంతవాదులకు ఇష్టము లేకయితరపక్షములు సహకారము నకై అర్థిపడుచున్నపుడు ఈ నిబంధన తొలగించుటయే యుక్తమని ఆశించుచున్నాము.

రెండవది సంఖ్యాలోపము బొంబాయి కాంగ్రెసువరకు జరిగిన కాంగ్రెసు మహాసభలలో వేలకొలది సభ్యులుండెడివారు. గాంధి మహాత్ముడు బొంబాయి కాంగ్రెసులో ఆమోదింపజేసిన విధానమువల్ల ఇపుడు సభ్యులసంఖ్య తగ్గినది కొందరు సాధారణముగా ఎన్నుకొనబడు చుండిన ప్రతినిధులు ప్రతినిధులు ఈసారి ఎన్నుకొనబడుటకు అవకాశము చిక్కలేదనుటకు ఆంధ్రదేశములో కాశీనాధుని నాగేశ్వరరావుగారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారును ఎన్నుకొనబడకుండుటయే నిదర్శనము. గాంధి మహాత్ముడు గొప్పగుణములతో ఇంతమంది ప్రతినిధు లెందులకు సమర్థులతోగూడిన సభ మట్టసముగానున్న మంచిదేయునితలచిరి కాని సర్వ సామాన్యమునకు ద్వష్టాంతము గదా! అదియుగాక గాంధిగారి పద్ధతిచే ప్రతినిధులుగ పోవగలిగినవారు పోవ వీలులేకపోయెను కనుక అధికసంఖ్యాకులు ప్రతినిధులు వచ్చునట్లు సభ్యుల సంఖ్యను హెచ్చించవలసియున్నది. ఇక్క కాంగ్రెసు స్థాయిసంఘమును, కార్యనిర్వాహకసంఘమును విశాలపరచవలెనని యున్నది. ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యనిర్వాహకసంఘ సమావేశములో ఈవిషయము ఆలోచించి సూచనలు చేయుటకు ఒక ఉపసంఘము ఏర్పడుచుండెను. వారు తయారుచేసిన నివేదికను ఫిబ్రవరి ౨౫ నేటి కార్యనిర్వాహకసంఘ సమావేశములో పరిశీలించిరి.

ఉపసంఘము నివేదిక

ఉపసంఘమువారు క్రింది సూచనలను చేసిరి:-

(౧) కాంగ్రెసుసభ్యులగుటకు చెల్లింపవలసిన రుసుము చందాను ధాన్యముగాగాని, వస్తువుగాగాని చెల్లింపవచ్చును. (దీనిచే నగదుగా చెల్లింపలేని అనేకులు సభ్యులగుటకు వీలగును. సభ్యులెక్కువయగుటచే కాంగ్రెసు బలపడును.)

౧౨ వ పేజి చూడుము.

…ఆంధ్రపత్రికా ప్రాబల్యమువలన
భారతీయులకు
ఏమి కలిగెను?
అదే నేడు భారతీయులను
గెలువదగా!

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర కులకు
నిజాం రాష్ట్రము ఎనిమిది
కోట్ల జనాభా ఆంధ్రుల
లో మోహరక వృత్తికి
సాధనము? గోలకొండ
పత్రికలో ప్రకటనము.

Vol. 10.	Thursday 16—4—1936	No. 93

కాంగ్రెసు కిపుడుపట్టిన అవస్థ దానికి తగినమందు

లక్నో కాంగ్రెసులో జవహర్లాలు గారి అధ్యక్షోపన్యాసము

(౧ వ పేజి తరువాయి)

మనము అబాల్యదశనాటి చాల వృద్ధిజెందినది. ఇదివరకు విప్లవాందోళనచర్యలందు మునిగి తేలు చుండిన విచిత్రవ్యక్తులందరును అహింసకమును కర్తవ్యముగను పెట్టుకొని ఇపుడు వదలివేసి కనబడుచున్నది. కాంగ్రెసు శాంతమయ్యును బలయుతమగు చర్య అవలంబించదగునని నొక్కి బోధించి జాతీయయువకులను తన అవరణలోనికి ఆకర్షించినది. ఏ మార్గమును, ఇతరమైన దేదియు గతిలేదని తోచినపుడు, విప్లవచర్యలు పుట్టునో ఆ లోకళ్లకు అహింసకమగు పద్ధతిని ప్రభుత్వము వారు అవలంబించి యుండకున్నచో విప్లవాందోళనమే మార్గమై యుండెడిది. కాని విప్లవాందోళన ఉంచనిందు లేకపోనిందు బెంగాలు రాష్ట్రములో మిద్నపూరులోను ఇతరచోట్లను దీర్ఘకాలము నుండి కనబడుచున్నటువంటి పద్ధతులను అవలంబించి ఏ ప్రభుత్వముగాని ఇతరులు దూషించజాలరని దూషితము."

ఓకప్లుడు పండితుడు భారతదేశములో స్వాతంత్ర్యోద్యమము నడుపుచున్న కాంగ్రెసుయొక్క ప్రస్తుతస్థితిని వివరించిరి. కాంగ్రెసువారు ఇపుడు ప్రధానాదర్శములను మరచి చిన్నచిన్న విషయములపై వాదులాడుచున్నారనియు, దీర్ఘకాలము సాగించవలసిన ప్రతి యుద్యమమునను తాత్కాలిక ప్రతిఘాతములు, అపజయములు సంభవించుచుండును. అట్టివి సంభవించినపుడు కొంత చిల్లర ప్రతివాదములు ఆలోచనలతో ఉద్రేకము అధిగారిపోవుచుండును. మనమిప్పుడట్టిస్థితిలో నున్నాము. అన్నిటికంటె ముఖ్యమైనదేమనగా మన ఉద్యమముయొక్క నాయకులు అందరును మధ్యతరగతివారగుటచేతను మధ్యతరగతివారికి ఎక్కువగా ధనము మున్నగు వివిధబంధము లెక్కువ. దానిమీద దృష్టిపెట్టుకొని దేశస్వాతంత్ర్యమువిషయము దృష్టిపెట్టుకొని అన్వయకావలె బువ్వకావలె ననువారు పనిచేయలేరు. ఇది ప్రభుత్వము గమనించెను. కొట్టి మాను నాయకులను అరెస్టుచేసెను. "ధనము, ఆస్తులనుపట్టుకొని వదలరుచుకొని ప్రభుత్వమువారి కఠినవిధానముచే ఆస్తి ధనమును బాధలను కఠినమైన దెబ్బ తగిలెను. అందుచే వారు పోరాటమును నిలిపియుంచుటకై ఒత్తిడి చేయుటకు ప్రేరితులైరి."

ఇదివరకంటె ఇప్పుడు మనము బలహీనులుగ నుండుటకు మధ్యతరగతివారల నాశమున్ను జనసామాన్యముతో సంబంధము లేక మారము నుండుటయు కారణమని నాకుతోచుచున్నది. మనవిధానములు, అభిప్రాయములు మధ్యతరగతిజనుల మనస్తత్వముచే ప్రేరింపబడుచున్నంత ఎక్కువగా జనసామాన్యావసరముల దృష్టిచే ప్రేరింపబడుటలేదు. "౧౯౨౦ తర్వాత జనసామాన్యమును బోధించు ఆర్థికసమస్యల ప్రాముఖ్యత హెచ్చినది. అంతకుపూర్వము జనసామాన్యముతో లేని సంబంధము ౧౯౨౦ తర్వాత కాంగ్రెసుకుండెను. అందుచే వారి ఆర్థికసమస్యలు కాంగ్రెసులో ప్రాముఖ్యత వహించెను. కాంగ్రెసులోనున్న కొందరు ఇతరుల కు ఇవి ఇష్టముకానందున జనసామాన్యమునకును కాంగ్రెసుకు సంబంధము తెగినది. ఇపుడు మనము జనసామాన్యమునకు ఇంకొకవిధమున క్రొత్త సంబంధము కల్పించవలెను. ఇందుకు ౧౯౨౦లోవలె మధ్యతరగతులవారు జనసామాన్యమునకు ప్రతినిధులుగనుండుట తగదని సూచించవలెను. కాంగ్రెసు నియమావళిగూడ దీనికనుగుణముగ మారవలెను ఇపుడు కాంగ్రెసులో మధ్యతరగతులవారు జనసామాన్య ప్రతినిధులమనుకొనుచు చేరి ప్రతివాదము తామ కాంగ్రెసు అధికారమువంతయు అనుభవించవలెనను తత్వముతో ఒకరితోనొకరు పోరాడుచున్నారు ఇది తొలగవలెనన్న "కాంగ్రెసు జనసామాన్యముకొఱకు పనిచేయునది మాత్రమేగాక జనసామాన్యముయొక్క సాక్షి యుండవలెను." బొంబాయి కాంగ్రెసులో ఆమోదించబడిన నియమావళిలో గ్రామజనులకు కొంత ప్రాతినిధ్యప్రహక్కు ఒసగబడినను, జనసామాన్యముతో గట్టిసంబంధము నేర్పరచలేదు. "ఇప్పుడు మన ముఖ్యతమ సమస్య ఏమనగా, మనపోరాటములో మనము దేశములో నుండు సామ్రాజ్యతృష్ణ ప్రతికూలతత్వము లన్నిటిని ఒకటిగ చేర్చుట యెట్లు; దేశములో జనసామాన్యమును దేశ స్వాతంత్ర్యము కోరు మధ్యతరగతులయందు అధిక సంఖ్యాకులతో చేర్చుటయెట్లు? .... ప్రజలందరు ఒకటై సామ్రాజ్యతత్త్వమును నిర్మూలనముగా ఎదిరించవలెను. ఈ జాతులందరూ గ్రామీణులును రైతులు, కార్మికులు అందరు చేరి యుద్యమముగా పనిచేసిన నేగాని కలుగజాలదు." "కాని భారతదేశ సమస్యలకు పరిష్కారము సామ్యవాదమందే గలదని నా నమ్మకము" అని జవహర్లాలుగారు చెప్పిరి.

లక్నో కాంగ్రెసు సమస్యలు

౧౧ వ పేజి తరువాయి.

సభకు వారివారి మనపోవు ప్రతినిధుల సంఖ్యయు హెచ్చునుగదా!)

(౨) ప్రతినిధుల ఎన్నికలకు నిలువదలచువారు ౬ నెలలకు పూర్వమునుండియు సభ్యులైయుండవలెనని ఇదివరకు నిబంధనయుండ ఇప్పుడు మూడు నెలలేచాలునని సూచించబడినది. (ఇందుచేగూడ ప్రతినిధులసంఖ్య హెచ్చును). ౫౦౦సభ్యులకొక ప్రతినిధిగాక ౨౫౦ మంది సభ్యులకొకడుండునట్లు చేయబడినది. (౩) కొయకష్ట నియమముతొలగించబడినది. (౫) కాంగ్రెసు మహాసభకు ప్రతినిధులు జనాభా ననుసరించి ఇకముందు ౨౨౦౦ యుండిఉండుదురు. (౬) సింగిల్ ట్రాన్స్ఫరబిల్ వోటు పద్ధతియు, ప్రాపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతియు తొలగించవలెను. (౭) కాంగ్రెసు స్థాయిసంఘసభ్యుల కాంగ్రెసుమహాసభ ప్రతినిధులసంఖ్యలో పూర్వమువలె ౧౦వ వంతుగాక ౧౫వ భాగముగ నుండును. ఇందుచే ఇదివరకు ౧౬౬గ నుండిన సంఖ్య ఇకముందు ౨౨౦గా మారగలదు. [౮] రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ్యుల సంఖ్యయు హెచ్చించబడినది. కాంగ్రెసు మహాసభకు రాష్ట్రీయులనుండివచ్చు ప్రతినిధులును, వారి సంఖ్యలో సగము సంఖ్యగల మరికొందరును చేరి రాష్ట్రీయ కాంగ్రెసుసంఘ మగును. [౯] ఎవడు కాంగ్రెసు అధ్యక్షుడుగ ఎన్నుకొనబడుటకు నూటికి రెండంతులు ఓట్లు పొందినవాడుగ నుండవలెను. అవసరమగుచో క్రొత్తగా అధ్యక్షుని ఎన్నిక జరుపుట కేర్పాట్లు సూచించబడినవి.

లక్నోకు పోవుట

ఈనివేదికపై చర్చ పూర్తికాకముందే కార్యకారిణీసంఘసభ్యులగు కాంగ్రెసు నాయకులను అలహాబాదునుండి లక్నోకుపోయిరి. లక్నోలో ౧౦వ తేది ఉదయము మరల కార్యకారిణీసభ ప్రారంభమైనపుడు పై ఉపసంఘ నివేదిక విషయమై చర్చ జరిగెను.

తీర్మానము

౧౦వ తేదినాడు ఆరుగంటల కాలము చర్చ జరిపి క్రిందితీర్మానము చేసిరి.

కొయకష్టనియమముగద్దు. కాంగ్రెసుమహాసభకుపోవు ప్రతినిధులసంఖ్య రెండింతలు అనగా ౩ వేలు చేయబడినది. భారతదేశ జనసంఖ్యనుబట్టి లక్షమందికొక ప్రతినిధికంటెను యుండును, కాంగ్రెసు సభ్యుల సంఖ్యనుబట్టి ౨౫౦ మందికొక ప్రతినిధి. సింగిల్ నాన్ ట్రాన్స్ఫరబిల్ వోటింగుపద్ధతి రద్దు. ౧౮ సం॥ నుండి మొదలుకొని ౨౦మందివరకు తాలూకా చందాదారులు కలిసి నియోజించిన ఎవరైనను కాంగ్రెసు అధ్యక్షస్థానమునకు పోటీచేయవచ్చును. ఇట్లునియోగముపొంది అభ్యర్థులుగ నిలచినవారిలో అందరికంటె ఎక్కువవోట్లు వచ్చుటయేగాక మొత్తము పోలుచేయబడిన వోట్లలో నూటికి ౫౦వంతుకు ఓట్లు పొందినవాడున్నచో అతడు అధ్యక్షుడుగ ప్రకటించబడును. మొత్తము ఓట్లలో సగము ఎవరికిని రానిచో మొదటి యిద్దరికిని మరల క్రొత్త ఎన్నిక జరుగును.

మరికొన్ని తీర్మానములు

ఏప్రిల్ ౯వ తేదీ ఉదయము కార్యకారిణీసభలో కీర్తిశేషులగు గొప్ప దేశీయ నాయకులను స్మరించు తీర్మానమొకటి తయారైనది. డాక్టర్ అన్సారీ, అభయంకర్. ఎ.టి. గిద్వాని, టి. ఎ. కే. షెర్వాణి, దీప్ నారాయణసింగు, సాఫ్రిశక్లత్ వాలా, సర్ దిన్షా వాచా, నవీనచంద్ర బార్డోలీ, మోహన్ లాల్ పాండ్యా, సేట్ నిర్మల్ బోరాడియా. గణపతిరావు తిలక్ కర్, శ్రీమతి కమలా నెహ్రూగార్ల స్మరణ చేయబడినది.

గాంధిమహాత్ముడు ౮వ తేదినాడు కార్యకారిణీసభ అలహాబాదులో జరుగుచున్నప్పుడే విదేశములలో భారతీయుల అవస్థలనుగూర్చి కాంగ్రెసువారు సాధ్యమైనంతవరకు సహాయము చేయుటకుకోరు తీర్మానము తయారు చేయుచుండిరి. ఆతీర్మానము ౯వ తేదీనాటిఉదయము సమావేశములో నామోదించబడెను. దక్షిణాఫ్రికా, తూర్పుఆఫ్రికా, ఫిజీ దీవులలో నుండు భారతీయులఆస్తి హక్కులు, వ్యక్తిహక్కులు క్రమముగా తగ్గుచుండుటజూచియు, ఈవిషయము ఇండియా ప్రభుత్వమువారును, గావించిన వాగ్దానములు నిరుపయోగము లైనందువల్లను దతీర్మానము సూచించబడినది.

ఇంకొక తీర్మానము సుభాష్ చంద్రబోసు గారి అరెస్టు బ్రిటిషువారి కఠినవిధానము పోలీసుగాని సూచించుచున్నదనుచు బోసుగారికభినందించుచున్నది.

మధ్యాహ్నము ౧౨ గంటలకు సభ చాలించబడెను. మధ్యాహ్నము ౨గంటల నుండి క్రొత్త ప్రతినిధులతోగూడిన కాంగ్రెసు స్థాయిసంఘ సభ జరిగెను.

ఏప్రిలు ౧౦వ తేదినాటి కార్యకారిణీ సంఘసమావేశములో ౩గంటల చర్చతర్వాత అధికారపదవులలో చేరని కాంగ్రెసు మహాసభా ప్రతినిధులు నోటీసిచ్చిన అన్నితీర్మానములను మహాసభలో ఆమోదమునకు పెట్టుటకు తీర్మానించబడెను.

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.